DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, డిసెంబర్ 01, 2025

# మేడారం అభివృద్ధి ఓ చరిత్ర

- పనులు వెనుకబడకుండా జాగ్రత్త పడాలి
- శిశు, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క
- పార్కింగు పనులను పరశీలన
- ఓ నూతన భవనం ప్రారంభిం చిన మంత్రి



మహజాతరకు వచ్చెకోట్లాది మందిభక్తుల కోసం చేపట్టేపనులు చరిత్రకెక్కనున్నాయి. గిరిజనుల సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడేవిధంగా పనులు ఉండబోతున్నాయి.. మేడారాన్ని మంత్రిసీతక్క సందర్శించారు.. ఈకార్యక్రమంలో పోలీసు అధికారులు, పూజారులు, గిరిజనులు మార్కెట్ కమిటిచైర్మెన్ కళ్యాణి హజరయ్యారు.

ఏటూరునాగారం క్రైం, (డిడి 9 వార్త)

7 లో




# అడ్డగోలు పర్మిషన్లు

## అక్రమార్కులకు సపోర్ట్..

2 లో

- అడవిని మింగేస్తున్న 'అనుమతి దందా'
- రిజర్వ్డ్ ఫారెస్ట్ ప్లాంటేషన్ మాయం..
- అక్రమ రోడ్లకు రికార్డులు, మ్యాపులు లేని వైనం
- తేలు కుట్టిన దొంగల్లా ఫారెస్ట్ అధికారుల తీరు
- బినామీ కాంట్రాక్టర్లతో రాత్రివేళ రహస్య భేటీలు
- నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేసిన పలువురు ప్రకృతి ప్రేమికులు..
- విచారణ తప్పదన్న నిపుణుల అభిప్రాయం

ఏజెన్సీ అటవీ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ రోడ్ల నిర్మాణం, రిజర్వ్డ్ ఫారెస్ట్ నిర్వీర్యం, ఇసుక బినామీలకు లక్షల్లో అనుమతుల విక్రయం వ్యవహారం నిన్నటి కథనంతో వెలుగులోకి వచ్చాక ఏజెన్సీలో పరిస్థితులు ఒక్కసారిగా ఉత్కంఠతకు చేరాయి. అడవిని సంరక్షించాల్సిన అటవీశాఖే దాని నాశనానికి మార్గాలు వేస్తోందన్న ఆరోపణలు ఇప్పుడు మరింత బలంగా వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజలు, ప్రకృతి ప్రేమికులు, సామాజిక సంస్థలు వరుసగా ఫారెస్ట్ కార్యాలయాన్ని వెంబడిస్తున్నా అక్కడి అధికారుల తీరు పూర్తిగా అనుమానాస్పదంగా ఉందని స్పష్టమవుతోంది. ఫారెస్ట్ భూమి మీదుగా 7 కిలోమీటర్ల పాటు రహదారులు వేయబడిన ప్రాంతంలో చెట్లు నరికివేత విస్తారంగా జరిగినప్పటికీ, ఆ పనులకు సంబంధించిన ఒక్క రికార్డు కూడా చూపకపోవడం సంచలనంగా మారింది. చెట్ల నరికివేతకు అనుమతి, మార్గం డ్రాయింగ్, గ్రామసభ తీర్మానాలు, పర్యావరణ ప్రామాణిక నివేదిక ఏదీ లేదు. పైగా సిబ్బందే "ఫైళ్లు ఆఫీస్‌లో లేవు... పై స్థాయి ఆదేశాలు వచ్చాయి" అని మౌనసమ్మతి ఇస్తుండటం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తోంది. ఈ రికార్డుల గల్లంతు వల్లే అధికారులు ఎప్పుడు అడిగినా "అనుమతులు ఉన్నాయి" అని మాత్రమే చెప్పి, పత్రాలు చూపించడంలో విఫలం అవుతున్నారన్న అనుమానం బలపడింది.

- మణుగూరు, డిడి9 వార్త

# మద్యం సిండికేట్ మళ్లీ మొదలా?

- బెల్ట్ షాప్ ల ద్వారా వచ్చింది నల్ల ధనమేనా ?
- గతంలో కుమ్మకైన అధికారులు?

3 లో



# భద్రాచలం సర్పంచ్ పోరులో భారీ ట్విస్ట్



బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ



కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పూనెం కృష్ణ దొర



నామినేషన్ తిరస్కరించిన కూటమి సర్పంచ్ అభ్యర్థి హరిచంద్ర నాయక్

- బిఆర్ఎస్ & కాంగ్రెస్‌కు లైన్ క్లియర్
- బలమైన అభ్యర్థి హరిచంద్ర నాయక్ నామినేషన్ రద్దు
- కీలకంగా మారానున్న బంజారా వర్గం
- ఒక్కసారిగా వేడెక్కిన రాజకీయం
- కూటమి అభ్యర్థి వెనకడుగుతో మారిన సమీకరణాలు
- బంజారా ఓటర్ల చూపు ఎటువైపు

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేన కూటమి అభ్యర్థి గా హరిచంద్ర నాయక్ నామినేషన్ వేయడం జరిగింది. కానీ ఇంతలోనే బలమైన అభ్యర్థి హరిచంద్ర నాయక్ నామినేషన్ తిరస్కరిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలపడంతో భద్రాచలంలో ఒక్కసారిగా రాజకీయ ముఖచిత్రం, సమీకరణలు మారిపోయాయి

- భద్రాచలం, (డిడి9 వార్త)

9 లో

# మేడారం జాతర ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ఏర్పాట్లు

- గట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ నియంత్రణ కీలకం
- ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుకై జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కెకాన్ కసరత్తు
- ట్రాఫిక్ నిరాటంక ప్రవాహమే ప్రధాన ఎజెండా



5 లో